క్లుప్తంగా

నేడు కాజీపేట జంక్షన్‌లో రైల్వే మాక్ డ్రిల్

కాజీపేట రూరల్: రైలు పట్టాలపై రైల్ యాక్సిడెంట్ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని కాజీపేట జంక్షన్‌లోని యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైలు ప్రమాదాలు జరిగినప్పుడు రైల్వే డిపార్ట్‌మెంట్లు అప్రమత్తమై యుద్ధప్రాతిపదికన హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్లి చేపట్టే సహాయ చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లా అగ్నిమాపక విభాగం, జిల్లా వైద్య, పోలీస్‌శాఖ, ఎన్‌డీఆర్‌ఎఫ్ డిపార్ట్‌మెంట్, రైల్వే శాఖ ఆధ్వర్యంలో చేపట్టే మాక్‌డ్రిల్‌లో దక్షిణ మధ్య రైల్వే జోన్, సికింద్రాబాద్ డివిజన్, కాజీపేట రైల్వే, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొననున్నట్లు స్థానిక రైల్వే అధికారులు తెలిపారు.

రేపు సీడీయూ స్నాతకోత్సవం



నయీంనగర్: ఈనెల 17న చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవాన్ని నిర్వహించనున్నట్లు సీడీయూ కులపతి సీహెచ్ వి.పురుషోత్తంరెడ్డి తెలిపారు. హనుమకొండ కిషన్‌పుర యూనివర్సిటీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పలువురు ప్రముఖులు హాజరవుతారని వివరించారు.

సీఏపై విద్యార్థులకు అవగాహన

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని టాలెంట్ హైస్కూల్‌లో చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీఏ కోర్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థులు పది, ఇంటర్ పూర్తికాగానే సీఏ చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో టాలెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ముక్కెర రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం



ఎంజీఎం: పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, శ్రీరంజనీ దంపతులకు అజర ఆస్పత్రి వైద్యులు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు షఫీ, శివ సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, షఫీ, తాటి వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం



కాజీపేట: పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ నిషేధంపై మేడారం వెళ్లే భక్తులకు గురువారం అవగాహన కల్పించారు. కాజీపేట 61వ డివిజన్ ఫాతిమానగర్ ప్రధాన రహదారిపై మేధిని సోషల్ సర్వీసు సొసైటీ వ్యవస్థాపకుడు కొలిపాక ప్రకాష్ ఆధ్వర్యంలో బట్ట సంచులను పంపిణీ చేశారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

కాశిబుగ్గ: రైలుకింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య కాజీపేట దర్గా రైల్వేగేటు సమీపంలో గురువారం జరిగింది. జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రిలో భద్రపరచారు. వివరాలకు 94415 57232, 99594 25983 నంబర్‌లలో సంప్రదించాలని సీఐ కోరారు.

స్వాతంత్య్ర సమరయోధురాలి మృతికి నివాళి



కాశిబుగ్గ: 19వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన స్వాతంత్య్ర సమరయోధురాలు ముచ్చర్ల రాములమ్మ (97) వయోభారంతో గురువారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని బీజేపీ నాయకులు గురువారం సందర్శించి నివాళులర్పించారు. ఆమె భర్త స్వాతంత్య్ర సమరయోధుడు ముచ్చర్ల రామలింగం నాలుగేళ్లక్రితం చనిపోయారు. కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, సిద్దోజు శ్రీనివాస్, గుర్రం సత్యనారాయణ, అల్లి అజయ్, మెరుగు ప్రకాష్ తదితరులు ఉన్నారు.

సీపీని కలిసిన ఏసీపీలు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ డివిజన్లలో బాధ్యతలు చేపట్టిన ఏసీపీలు.. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భగా సీపీకి వారు పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో ఏసీపీలు తిరుమల్, కిరణ్‌కుమార్, దామోదర్ రెడ్డి, నర్సయ్య, సతీష్‌బాబు ఉన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకలు

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని నగరవ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



కేయూలోని ఆడిటోరియం ప్రాంగణంలో మాట్లాడుతున్న వీసీ తాటికొండ రమేష్



హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న నాయకులు



కాజీపేట రైల్వే ఎస్సీ, ఎస్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



కరీమాబాద్: నాయుడు పెట్రోల్‌పంపు వద్ద సేవాలాల్ జయంతి వేడుకల్లో మహిళలు



హనుమకొండలోని కేడీసీలో..

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



వరంగల్: మాట్లాడుతున్న ధర్మారావు

వరంగల్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ క్లస్టర్ ఇన్‌చార్జ్ చార్జీ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పిలుపునిచ్చారు. దేశాయిపేటరోడ్డులోని పార్టీ తూర్పు కార్యాలయంలో అసెంబ్లీ ప్రవాస్ యోజన సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈనెల 20వ తేదీ తర్వాత జరగనున్న బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా పటిష్టంగా ఉంటేనే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధించవచ్చని వివరించారు. రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్‌షా, బాకం హరిశంకర్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, వన్నాల వెంకటరమణ, జిల్లా పదాధికారులు, మోర్చా అధ్యక్షులు, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

కాజీపేట రూరల్: రానున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. కాజీపేట 48వ డివిజన్ 130, 131 పోలింగ్ బూత్‌లలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, కె.సత్యనారాయణ, బండి భాస్కర్, గౌరిశంకర్, వినయ్, శ్రీను, యగేందర్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఇయర్‌వైజ్ డిగ్రీ పరీక్షలు నిర్వహించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కళాశాలల్లో ఇయర్‌వైజ్ డిగ్రీ కోర్సుల్లో ఫెయిలై బ్యాక్‌లాగ్ సబ్జెక్టులున్న వారికి పరీక్షలు నిర్వహించాలని ఏబీఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. క్యాంపస్‌లోని పరిపాలన భవనం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఎస్‌ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ మాట్లాడుతూ గత కొన్నేళ్ల క్రితం డిగ్రీలో సెమిస్టర్ విధానం వచ్చిందని, అయితే అంతకంటే ముందు డిగ్రీ కోర్సులు ఇయర్‌వైజ్ స్కీం కింద ఉన్న విద్యార్థులు పలు సబ్జెక్టుల్లో బ్యాక్‌లాగ్స్ ఉన్నాయని అన్నారు. ధర్నా వద్దకు కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి చేరుకుని మాట్లాడారు. త్వరలో కమిటీ వేసి పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ తిరుమలాదేవికి ఏబీఎస్‌ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఏబీఎస్‌ఎఫ్ కేయూ అధ్యక్షుడు మచ్చ పవన్‌కల్యాణ్, బాధ్యులు పృథ్వీరాజ్, నరేందర్, ఉదయ్‌కిరణ్, వెంకటేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఏబీఎస్‌ఎఫ్ నాయకులు

ఎవరి భవిష్యత్ వారి చేతుల్లోనే..



హన్మకొండ: ఎవరి భవిష్యత్ వారి చేతుల్లోనే ఉంటుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గూడెల్లి శివప్రసాద్ అన్నారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్‌లోని ఆర్బిట్ ఈ-టెక్నో స్కూల్‌లో స్కూల్ వార్షికోత్సవాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం నడుచుకోవాలని సూచించారు. శిల్పాన్ని చెక్కే శిల్పిలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు సన్మార్గంలో పయనించాలని చెప్పారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ చిట్టిరెడ్డి హారికరెడ్డి, ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, స్వప్న, కల్యాణి, సారంగపాణి, వహీదా బేగం, అన్వేష్, కృష్ణాకర్, అశోక్ రెడ్డి, వెంకటేష్, రంజిత్, శశికుమార్, సురేష్, రాజ్‌కుమార్, రూపాదేవి, శ్రీకాంత్, శ్వేతారెడ్డి, ప్రశాంత్, శ్వేత, రాకేష్, చిరంజీవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల గొంతుక రాజయ్య



నివాళులర్పిస్తున్న సంఘం బాధ్యులు

విద్యారణ్యపురి: నిరంతర పోరాటయోధుడు, కవి, రచయిత, దివ్యాంగుల హక్కుల గొంతుక నల్లెల్ల రాజయ్య మరణం సమాజానికి, దివ్యాంగులు తీరని లోటని దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బిల్ల మహేందర్, సంఘం రాష్ట్ర కార్యదర్శి నున్న నరసమ్మ, బాధ్యులు రామకృష్ణ, బోనగిరి రాములు, ఉమ, మల్లికార్జున్, వాసుదేవరెడ్డి, డాక్టర్ లక్కిరెడ్డి సత్యం అన్నారు. హనుమకొండలో రాజయ్య మృతదేహం వారు నివాళులర్పించారు.

సహృదయ కవి రాజయ్యకు నివాళి

కవి నల్లెల్ల రాజయ్య మరణం తెలుగుసాహితీ ప్రపంచానికి తీరనిలోటు అని కాళోజీ ఫౌండేషన్ మిత్ర మండలి బాధ్యులు నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి, డాక్టర్ అంపశయ్య నవీన్, పొట్లపెల్లి శ్రీనివాసరావు, పందిళ్ల అశోక్‌కుమార్, సిరాజుద్దీన్, ఆగపాటి రాజ్‌కుమార్ అన్నారు.

వైద్యరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

ఎంజీఎం: వైద్యరంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు యేశబోయిన సాంబయ్య యాదవ్, కార్మిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌యాదవ్ డిమాండ్ చేశారు. నగరంలోని సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యాలయంలో ఎంజీఎం, సీకేఎం, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ, రీజినల్ ఐ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మికులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయ వేదిక వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్, కార్మికులు అనిల్, గిరిబాబు, ప్రభాకర్, సాగర్, పృథ్వీ, నాగిరెడ్డి, ఇందిర, స్వరూప, లక్ష్మణ్, చారి, లలిత, జంపయ్య, జయశీలా, కుమార్, కమల పాల్గొన్నారు.

టీజీఓ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

హన్మకొండ అర్బన్: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బలోపేతానికి ప్రతీ గెజిటెడ్ అధికారి మెంబర్‌షిప్ తీసుకొని రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవాలని అధికారులు సత్యనారాయణ, ఏలూరి శ్రీనివాసరావు కోరారు. కలెక్టరేట్‌లోని టీజీఓ భవన్‌లో సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు అధ్యక్షతన హనుమకొండ, వరంగల్ జిల్లాల టీజీఓ మెంబర్‌షిప్ డ్రైవ్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీధర్‌రెడ్డి, ఫణికుమార్, భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి, హనుమకొండ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు రాజేష్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, నారాయణ, రామారావు, అన్వర్, మాధవరెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, రాజేష్‌కుమార్, సాయిరాజ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్లు ధరించాలి



వరంగల్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్‌ఎంఎస్ఐ ఏరియా ఇన్‌చార్జ్ అమిత్ భయ్యా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజినల్ హెడ్ పి.సత్యం, డిప్యూటీ రీజినల్ హెడ్ బి.రంగయ్యనాయుడు అన్నారు. ములుగురోడ్డులోని నాగార్జున హోండా షోరూంలో యూబీఐ గ్రామీణ సిబ్బంది, మార్కెటింగ్ అధికారులకు 37 హోండా యాక్టివా స్కూటర్లను వారు గురువారం అందజేశారు. కార్యక్రమంలో యూబీఐ సీనియర్ మేనేజర్ నాంపల్లి శ్రీనివాస్, జీవన్‌కుమార్, భూక్య వినోద్‌కుమార్, షోరూం ఎండీ అరుణ్‌కుమార్, నాగార్జున, మేనేజర్ సిద్ధార్థ, చైతన్యజ్యోతి, దిలీప్, రవీందర్, కరుణాకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుడ్రైవర్లను కొట్టడం సరికాదు

ఖిలా వరంగల్: రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే విద్యాసంస్థల బస్సులను ధ్వంసం చేయడం, డ్రైవర్లు, క్లీనర్లను కొట్టడం సరికాదని విద్యాసంస్థల బస్సుల ఓనర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గాదె స్వరూప్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాదకరమైన బీఎన్ఎస్ 106 (1), (2) సెక్షన్లను రద్దు చేసి 304ఏ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్‌చేశారు. వరంగల్ హంటర్‌రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో తెలంగాణ ఓరుగల్లు ప్రైవేట్ విద్యాసంస్థల బస్ డ్రైవర్లు, క్లీనర్ల యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొట్టిపాటి సారయ్య, ప్రధాన కార్యదర్శి బండి భాస్కర్ అధ్యక్షతన డ్రైవర్లు, క్లీనర్ల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. చొక్కారావు, హరిప్రసాద్, అశోక్, బెనర్జీ, నాగభూషణం, రమేష్, నరేష్, రమేష్, రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డ్రైవర్లు, క్లీనర్లు

జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ విభాగం ఆధ్వర్యంలో మార్చి 22, 23వ తేదీల్లో రెండురోజుల పాటు జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈమేరకు జాతీయ సదస్సు బ్రోచర్‌ను కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, అధ్యాపకులు గురువారం ఆవిష్కరించారు. రీసెంట్ ట్రెండ్స్ ఇన్‌ప్లాంట్ సైన్స్ రీసెర్చ్ అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ విజయపాల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఓంకార్, బాధ్యులు డాక్టర్ రాంబాబు, రమణారావు, అధ్యాపకులు మల్లయ్య, రమేష్, సంజీవయ్య, వెంకటేష్, రాజు, ప్రభాకర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'స్ఫూర్తి'ని సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వడుప్సా బాధ్యులు

కరీమాబాద్: పదవ తరగతి విద్యార్థుల కోసం ఈనెల 17వ తేదీన ఉర్సుగుట్ట నాని గార్డెన్‌లో నిర్వహించనున్న 'స్ఫూర్తి -2024' కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షుడు వీరస్వామి కోరారు. ఈమేరకు ఉర్సుగుట్ట నాని గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు పరీక్షల్లో అధిక మార్కులు సాధించేందుకు, వారిలో నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ల ద్వారా సబ్జెక్టుల వారీగా బోధన ద్వారా వివరించనున్నట్లు వివరించారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆడెపు శ్యామ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడెపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బిల్ల రవి, సలహాదారులు వెంకటేశ్వర్‌రావు, ముక్కెర రవీందర్, దాసి సతీష్, మూర్తి, కూచన క్రాంతికుమార్, జ్ఞానేశ్వర్‌సింగ్, చక్రపాణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఉద్యమకారులకు అండగా ఉండాలి

కాజీపేట రూరల్: తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు సూచించారు. ఈనెల 18న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్న ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను కాజీపేట రైల్వే మిక్స్‌డ్ హైస్కూల్ ఆవరణంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే జేఏసీ నాయకులు ఎంకే.మూర్తి, వి.తిరుపతి, ఎబ్నేజర్, భిక్షపతి, దాసరి మల్లేషం, రవికుమార్, లక్ష్మినారాయణ, టి.సారయ్య, ఐలేష్, సుదర్శన్, దయాసాగర్, నాగపురి రాజన్న, సుంచు మల్లయ్య, గద్దర్ సాంబయ్య పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు

మామునూరు: అక్రమంగా నిల్వచేసి మద్యం విక్రయిస్తున్న బెల్ట్‌షాపులపై దాడిచేసి రూ.12,600 విలువైన మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అల్లం రాంబాబు తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై శరత్, మామునూరు ఎస్సై కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మభిక్షం ఆశయాలకు కృషి చేయాలి

ఖిలా వరంగల్: ధర్మభిక్షం ఆశయాలకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గీత పనివారల సంఘం కన్వీనర్ వీరగోని శంకరయ్య పిలుపునిచ్చారు. ధర్మభిక్షం జయంతి వేడుకలను వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శంకరయ్య మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ, పార్లమెంట్లలో తన గళం ఎత్తి దున్నే వాడిదే భూమి కావాలని, గీసేవాడికే తాటి చెట్టు అని చట్టాలను తీసుకురావడానికి ధర్మభిక్షం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆరెల్లి ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటాద్రి, రమాదేవి పాల్గొన్నారు.

అవినీతి, అన్యాయాన్ని ధైర్యంగా ప్రశ్నించాలి

ఖిలా వరంగల్: సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలపై ప్రజలు ధైర్యంగా ప్రశ్నించాలని జాతీయ వినియోగదారులు, మానవ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఫహీరా భాను సూచించారు. వరంగల్ శివనగర్‌లోని పల్లవి ఆస్పత్రిలేన్‌లో ఏర్పాటు చేసిన జాతీయ వినియోగదారులు, మానవ హక్కుల సమితి కార్యాలయాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మానవ హక్కుల సమితి ప్రత్యక్షమవుతుందని తెలిపారు. అనంతరం ఆమెను వరంగల్ కమిటీ ప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో ఉప్పల సురేందర్, కుసుమ రాజు, మోహన్ రావు, యూనుస్, చింతల నవీన్‌కుమార్, బొంగురి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సంబురాలు

వరంగల్ లీగల్: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు విశిష్టమైన భారతరత్న పురస్కారం ప్రదానంపై వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం సంబరాలు చేసుకున్నారు. ముందుగా పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుడిగా పీవీ చేసిన వృత్తిపరమైన సేవలు, ఆర్థిక సంస్కరణలు, ఆయనతో పలువురు సీనియర్ న్యాయవాదులకు ఉన్న పరిచయాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, ఆనంద్‌మోహన్, జనరల్ సెక్రెటరీలు శ్రీధర్‌రెడ్డి, యాగస్వామి, ఉపాధ్యక్షులు దయానంద్, ఆనంద్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మంద విజేందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

కాశిబుగ్గ: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. లేబర్‌కాలనీ వంద ఫీట్లరోడ్డులో బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

విద్యారణ్యపురి: శుక్రవారం జరగనున్న గ్రామీణ భారత్ బంద్‌కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) వరంగల్, హనుమకొండ జిల్లాల శాఖలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు యూఎస్‌పీసీ రాష్ట్ర సీర్టింగ్ కమిటీ సభ్యుడు టి.లింగారెడ్డి తెలిపారు. ఈమేరకు కాళోజీ సెంటర్ వద్ద సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు.

మడికొండ: ఆల్ ఇండియా మోటార్స్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ నాయకుల పిలుపు మేరకు శుక్రవారం రవాణా బంద్‌ను విజయవంతం చేయాలని సంఘం కాజీపేట ప్రధాన కార్యదర్శి కరుణాకర్, టేకుల తిరుమల్ పిలుపునిచ్చారు. మడికొండలోని ఆర్ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు గడ్డం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మర్రెడ్డి, శ్రావణ్‌కుమార్, కోశాధికారి బోగి రాజేష్, మాదాసు కుమార్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అభినవ్‌భాస్కర్‌కు అండగా బీజేపీ

కాజీపేట అర్బన్: యువ నాయకుడు అభినవ్ భాస్కర్ బీజేపీలో చేరారని, ఆయనకు అండగా కాషాయదళం ఎల్లవేలలా ఉంటుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. హంటర్ రోడ్డులోని కోడం కన్వెన్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, గుండేటి విజయరామారావు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, విజయ్‌చందర్‌రెడ్డి, కాశీప్రసాద్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



కాశిబుగ్గ రంగనాథస్వామి దేవాలయంలో పూజలు



కాజీపేట: పారాయణం చేస్తున్న మహిళలు

కాశిబుగ్గ: కాశిబుగ్గలోని రంగనాథస్వామి దేవాలయంలో వేంకటేశ్వర కల్యాణ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి మహాసుదర్శన యాగం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, కార్యదర్శి చిలుపూరి సురేష్, కోశాధికారి సుల్తానా సమ్మక్క, సభ్యులు పెద్దన్న, పుష్పలీల, రోజా, కవిత, సృజన, అర్చకులు రామాచార్యులు, విక్కీ, భాస్కర్ పాల్గొన్నారు.

సామూహిక విష్ణు పారాయణం

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు గురువారం నేత్రపర్వంగా సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. దేవాలయ ప్రధాన అర్చకుడు రఘురామాచార్యులు పర్యవేక్షణలో పండితులు శ్రీలక్ష్మి సమేత వేంకటేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతో పాటు అలంకరణ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఉద్యమకారుల కృతజ్ఞతలు



నయీంనగర్: తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ 250 గజాల ఇంటిస్థలాన్ని 6గ్యారెంటీ హామీల్లో కాంగ్రెస్ చేర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్ యాదవ్, రహీమున్నీసా బేగం, భాషబోయిన రవీందర్, చిర్ర రాజు, రాజేందర్, జ్యోతిరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, రంజిత్, ప్రభాకర్ పాల్గొన్నారు.